# CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY

CHALAPATHI NAGAR, LAM, GUNTUR – 522 034

DEPARTMENT OF ECE

| | |
|---|---|
| Event | :Three day workshop on “Embedded Systems and IoT fundamentals” |
| Dates | : 05-04-2018& 07-04-2018 and 09/04/2018 to 11/04/2018 |
| Time | : 10.00 AM |
| Venue | : L7 Computer Lab and R&D Lab |
| Speakers | : Sri. Ms M D Madevi,M.Tech , Trainer Cum Developer APSSDC , Vijayawada. |





# సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్టులు సులభతరం




వర్క్ షాపులో పాల్గొన్న విద్యార్థులతో ఏపీఎస్ఎస్‌డీసీ మాదేవి

లాం(తాడికొండ) ఏప్రిల్ 11: నిత్య జీవితంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని మనుగడ సాగిస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధి మాదేవి అన్నారు. లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబడెడ్ సిస్టమ్స్, ఐఓటీపై విద్యార్థులకు మూడురోజుల వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్‌షాపునకు ముఖ్య అతిథిగా మాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఎంబడెడ్ సిస్టమ్స్ , ఐఓటీ ద్వారా ప్రాజెక్టులను సులభతరంగా తయారు చేసుకోవచ్చొన్నారు. ఎంబడెడ్ సిస్టమ్స్ ద్వారా మనం చేసే పనిని హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లు సహాయంతో పర్యవేక్షించేందుకు ఉపయోగిస్తారన్నారు. ఐఓటీ, ఇంటర్నెట్ ద్వారా ఎక్కువ పరికరాలను అనుసంధానం చేయవచ్చున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ పీ.పండరీనాథ్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం. సత్య సాయిరామ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

Paper Clipping

# అంతర్జాలంతో ప్రాజెక్టులు సులభం

లాం (తాడికొండ), న్యూస్‌టుడే: అంతర్జాలం సాయంతో ప్రాజెక్టులు సులభంగా చేయవచ్చని రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రతినిధి మాదేవి అన్నారు. లాం చలపతి ఇంజినీరింగ్




కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులతో అధ్యాపక బృందం

కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న ఎంబడెడ్ సిస్టమ్, ఐఓటీ కార్యశాల ముగింపులో మాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంటర్నెట్ వాడకంపై అవగాహన కలిపించారు. కళాశాల ప్రిన్సిపల్ పి.పండరీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో పాఠాలతో పాటు ప్రయోగాత్మక విజ్ఞానాన్ని నేర్చుకోవటానికి అవసరమైన మెళకువలు కార్యశాల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఇంజినీరింగ్ విభాగాధిపతి యం.సత్యసాయిరామ్ పరికరాలు, కర్మాగారాల పనితీరును నియంత్రించడానికి ఎంబడెడ్ పద్ధతి బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈసీఈ విభాగాధిపతులు, ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

Press Clipping